# Tara Government College Sangareddy

*(Autonomous)*

*Accredited "B" by NAAC*

An ISO 9001: 2015 certified college

NCC

# Job Opportunities in Indian Airforce

**25 July 2018**

NCC conducted a career-oriented programme on Job opportunities in Indian Airforce along with District Youth and Sports Organisation of Sangareddy. Resource persons are from 12 Airmen Selection centre, Secunderabad. Resource persons Sri. Raju and Sri. Vishwanath guided cadets and other students. They informed the cadets the Job opportunities after 10+2 and with Degree in Airforce. Resource persons supplied brochures and information sheets to the cadets.



# ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదుగాలి

## ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ

సంగారెడ్డి చౌరస్తా : ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదుగాలని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ ఆకాంక్షించారు. బుధవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లలో ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి సికిందరాబాద్ 12వ ఏయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్ అధికారి నరేంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, జిల్లా యువజన, క్రీడల అధికారి రామచందర్‌రావు, సార్జంట్ రాజు కుమార్‌లు అతిథులుగా హాజరై విద్యార్థులకు ఏయిర్‌ఫోర్స్ ఉద్యోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత రక్షణ రంగానికి సంబంధించిన ఉద్యోగాలలో రాణించాలని ఆకాంక్షించారు. చదువులతో పాటు అన్ని రంగాలపై యువత దృష్టి సారించాలన్నారు. ఉద్యోగాల ఎంపిక కోసం www.airmenselection.cdac.in వెబ్‌సైట్‌ను వినియోగించాలని వివరించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ అధికారులు మనోజ్‌కుమార్, నాగరాజు, జగదీశ్వర్, పద్మజ, అధ్యాపకులు విశ్వేశ్వరశర్మ, జలీల్, రతన్‌కుమార్, మహేశ్, స్వర్ణలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న విద్యార్థులు

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ

